వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 05 నవంబర్ 2023

## వైభవంగా సీతారాముల కళ్యాణం



అట్లూరు నవంబర్ 4, ప్రభాతవార్త

మడలంలోని అట్లూరు గ్రామం మెయిన్ విలేజ్ అరుంధతివాడలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయంతో సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిం చి 41 రోజులు పూర్తి చేసుకున్న నూతన రామాలయంలో శ్రీ సీతా రామ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం శ్రీరామాలయం ప్రాంగణంలో సీత సీతారామ లక్ష్మణ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి పుష్పమాలలో కొలువు తీర్చారు. అనంతరం అర్చకులు మంత్రోచ్ఛా నడుమ స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. కళ్యాణ అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. సాయంత్రం చెక్కభజన కార్యక్రమం, రాత్రి సీతారాముల వారి ఊరేగింపు కార్యక్రమం శ్రీ సీతారామ స్వామి దేవాలయం కమిటీ అట్లూరు ప్రజలు ఆధ్వర్యంలో అట్లూరు పురవీధుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణానికి అన్నదానం నిర్వహించిన బోవిల్ల విష్ణువర్ధన్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా తస్కరించారు



తిరుమలలో టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డితో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి

# కరవు పరిస్థితులను ఎదుర్కొంటాం

### - డిసెంబరు 6 వరకు వెలిగల్లు నీటిని విడుదల చేయిస్తాం

## మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం, నవంబరు 4, ప్రభాతవార్త

కరవు పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొంటామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ సభా భవనంలో మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ ఆధ్వర్యంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ గడికోట కాలేజీ వాగు జీఎన్ఎస్ఎస్ పనులపై ఆయన ఇరిగేషన్ అధికారులతో ఆరా తీశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో అపనపటి ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏడాదిన్నర కాలంలో వెలిగల్లు ప్రాజెక్టు ఎకాలువలతో సహా పూర్తి అయిందన్నారు. వెలిగల్లు ప్రాజెక్టులోకి నీళ్లు రావు, పూర్తిగా నిండదని కొంత మంది మాట్లాడారని ప్రాజెక్టు నిండి ఐదారు సార్లు గేట్లు ఎత్తడం జరిగిందన్నారు. వెలిగల్లు ప్రాజెక్టు నుంచి దొర్రి చెరువు 56 కి.మీ వరకు రామరాజువంక వరకు కాలువల ద్వారా చెరువులకు నీరు చేరుతోందన్నారు. దివంగత సీఎం వైఎస్ఆర్ రూరదృష్టితో ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందని అదే స్ఫూర్తితో సీఎం జగన్ ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. డిసెంబరు 6 వరకు వెలిగల్లు నీటిని విడుదల చేయిస్తామన్నారు. నీటిని వృథా కానీవ్వకుండా అన్ని చెరువులను నీటితో నింపుతామన్నారు. గృహ నిర్మాణాలలో వేగం పెంచాలని తెలిపారు. రెవెన్యూలో విప్లవాత్మక మార్పులు తతీసుకురావాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, బాబు, జడ్పీటీసీ వెంకటరమణ, సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, పప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ అరవిందకిశోర్, ఎంపీడీవో హైదరవల్లీ, సర్పం చులు ఎంపీటీసీలు, మండల శాఖాధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణకు పటిష్ట చర్యలు

### కలెక్టర్ విజయ్‌రామరాజు



కడప నవంబర్ 04, ప్రభాతవార్త

జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు పతిష్ఠతతో పాటు.. బాల్యవివాహాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డికి తెలిపారు. శనివారం విజయవాడ సిఎస్ కార్యాలయం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష, మహిళా శిశు సంక్షేమం, విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్, బాల్య వివాహాల నివారణ, నాడు నేడు, జగనన్నకు చెబుదాం అంశాలపై వివిధ కార్యదర్శులతో కలిసి కలెక్టర్లు, జేసీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు... జేసీ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు పటిష్టంగా నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో చికిత్సలు మరియు మరింత మెరుగైన వైద్య సేవలు కొరకు రికమెండ్ చేసిన రిఫరల్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ లో చికిత్స అందించే వరకు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్లకు సూచించారు. నవంబర్ 10 లోపు ఆరోగ్యశ్రీ ఈకేవైసీ ని పూర్తి చేయాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లాలలో మలేరియా మరియు డెంగ్యూ కేసులపై దృష్టి పెట్టాలి. హై రిస్క్ గర్భవతులకు సకాలంలో వైద్య సేవలు అందాలి. రక్తహీనత బాలింతలను, పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందజేయాలి. విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ లో భాగంగా పదవ తరగతి మరియు ఇంటర్ ఫెయిల్ అయిన వారిని తప్పనిసరిగా రీ ఎన్రోల్ చేయించేందుకు కృషి చేయాలన్నారు. నవంబర్ 15 నుంచి చేపట్టే భారత సంకల్ప యాత్ర విజయవంతానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాస్థాయిలో సీనియర్ అధికారులతో కమిటీ వేయాలని, మున్సిపల్ కమిషనర్ మరియు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి పట్టణ, మండల స్థాయిలో కార్యక్రమా ల విజయ వంతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.... జిల్లాలో ప్రత్యేకంగా.. బాల్య వివాహాలను అరికట్టే చర్యలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి.. చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని.. ఆయా కేంద్రాల్లో రెఫరల్ కొరకు గుర్తించిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి చికిత్స అందిం చడానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ పూర్తి చేసేందుకు చర్యలు చేపడు తున్నా మన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### - మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

సంబేపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బాబుతో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎస్.సోమవరం గ్రామం అగ్రహారం, హరిజనవాడ, దేవళంపేట, బావులుకాడపల్లి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి తెదేపా పాలనలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. దేవళంపేటలోని సిద్దేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులను గెలిపించి చంద్రబాబునాయుడును సీఎం చేయడమే మనందరి కర్తవ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వ పిచ్చి పరాకాష్టకు చేరిందని తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు చిన్నరెడ్డయ్య యాదవ్, పార్ల మెం టు కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్బరాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ నాయుడు, సోమవారం నాయకుడు వేణుగోపాల్ నాయుడు, టీడీపీ నాయకులు గోపీనాథ్‌రెడ్డి, రెడ్డయ్యనాయుడు, పుల్లయ్యనాయుడు, ఆంజనేయులు నాయుడు పాల్గొన్నారు.



# ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### - నేరసమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

- జిల్లాలో ఎలాంటి ఘటనలకు తావుండకూడదు
- రౌడీషీటర్లకు ట్రబుల్ మాంగర్లపై ఉక్కుపాదం
- ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి




కడప క్రైం, నవంబరు 4, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించా లని ఎలాంటి ఘటనలు జరగడానికి వీల్లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నేర సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లకు ట్రబుల్ మాంగర్లకు, చెడు నడత కల వారికి క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. వారి కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. వారి కదలి కలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. నేర సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ప్రాసిక్యూషన్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న రౌడీషీటర్ల కు సాక్షాధారాలతో శిక్షలు పడేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. దిశ ట్రాక్ కేసులు అనగా మహిళలు బాధితులుగా ఉన్న కేసులు, పోక్సో తదితర ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసుల విచారణ త్వరితగతిన పూర్తయి ముద్దాయి లకు శిక్ష పడేలా చూడాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు శాఖ వైపు నుంచి పూర్తి సహకారం అందజేస్తామన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఏపీపీలకు భరోసా ఇచ్చారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఖదీరున్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ప్రవీణ్‌కుమార్, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

## రాజంపేట మున్సిపాలిటికి

# రూ. 30.12 కోట్ల అమృత్ నిధులు విడుదల

**రాజంపేట మున్సిపాలిటిలో 50 ఏళ్ల క్రితం నీటిసరఫరా కోసం ఏర్పాటు చేసిన పైపులైన్లకు మోక్షం లభించింది. పంచాయతి అవసరాలకు తగినట్లు నాడు ఏర్పాటు చేసిన పైపులైన్లతో పట్టణం విస్తరించిన తర్వాత కూడా మార్పు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడేవారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పట్టణ నీటి అవసరాలు తీర్చేందుకు పవేశపెట్టిన 'అమృత్' పథకానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంటుగా నిధులు సమకూర్చడంతో కాలం చెల్లిన పైపులైను స్థానంలో కొత్తపైపులైన్ ఏర్పాటుకు ఆమోదం లభించింది. మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి చూపిన చొరవ త్వరగా పథకం అమలు చేసేందుకు రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖ ఇంజనీరింగ్ చీఫ్ పి.ఆనందరావు శనివారం రాజంపేట అమృత్ నీటి పథకానికి సాంకేతికపరమైన అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.**






రాజంపేట అర్బన్, నవంబరు 4 ప్రభాతవార్త

### పంచాయతీకాలం నాటి పైపులైన్‌కు మోక్షం
### ఫలించిన మున్సిపల్ ఛైర్మన్ పోలా కృషి
### రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖ ఇంజనీరింగ్ చీఫ్‌తో భేటీ

రాజంపేటలో పంచాయతి హయాంలో అప్పటి జనాభా అవసరాల మేరకు 2 ఇంచి పైపులైనును ఏర్పాటు చేశారు. గత 30 ఏళ్లలో పట్టణం పెద్దఎత్తున అభి వృద్ధి జరిగింది. కొత్త ప్రాంతాలు ఏర్పడ్డాయి. పంచాయతి విస్తీర్ణానికి కొన్నిరెట్లు దూరం పట్టణం అభివృద్ధి జరిగింది. ఈ అవసరాలకు తగినట్లు పైపులైను ఏర్పాటు చేసేందుకు నిధుల కొరత సమస్య ఉండేది. దశాబ్దాల కాలం నాటి పైపు లైను తరచూ పగిలిపోవడం, రిపేర్లు వస్తుండడంతో ప్రజలకు అసౌకర్యంగా ఉండే ది. ఈ నేపథ్యంలో అమృత్-2 పథకం కింద రాజంపేట మున్సిపాలిటి కూడా ఎంపికైంది. ఈ మేరకు మున్సిపాలిటిలో మొదట పైపులైను మార్చి అన్న మయ్య ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా అభివృద్ధి చేసేందుకు అమృత్ నిధులు వెచ్చించాలని మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన జరిగిన సమా వేశంలో కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు రెండు నెలల క్రితం ప్రతిపాదనలను రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖకు పంపారు. నూతనంగా రెండు ఇంచి పైపులైన్ల స్థానం లో 4 ఇంచి(100ఎంఎం) పైపులైను వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. చెయ్యేరునది నుంచి వస్తున్న నీటిని పట్టణంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేసేందుకు 110ఎంఎం పైపులతో పాటు అవసరమైనచోట 280 ఎంఎం, 300 ఎంఎం, హెచ్‌డిపిఇ, డిఐ పైపులను ఏర్పాటు చేసేలా అంచనాలు రూపొందించారు. రాజం పేట మున్సి పాలిటి 7.7 కిలోమీటర్లు దూరం విస్తరించి ఉంది. పట్టణాన్ని 4 జోన్‌లుగా విభ జించారు. ఇప్పటికే మున్సిపల్‌పార్కు వద్ద 2, ఆర్‌డిఒ కార్యాలయంలో 1, మన్నూరులో 1, రామ్‌నగర్‌లో మరొకటి మొత్తం 4 ట్యాంకులు అందుబాటులో ఉన్నాయి. తాజాగా అమృత్ పథకం ద్వారా 800కెల్ నీటి నిల్వ సామ ర్థ్యంతో జోన్-2లో ఇఎల్ఎస్ఆర్ ట్యాంకును నిర్మిస్తారు. మొత్తం కొత్తపైపు లైను 77309 మీటర్లు ఏర్పాటు చేస్తారు. రాజంపేట మున్సిపాలిటిలో 8327 కుళాయి కనెక్షన్‌లు ఉన్నాయి. వీరందరికి 110 ఎంఎం పైపులు ఏర్పాటు చేసి కొత్త గా కనెక్షన్‌లను మున్సిపాలిటిలో కొత్త పథకంలో భాగంగా ఏర్పాటు చేయ నున్నారు. కొత్త కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసేందుకే అమృత్ పథకంలో సుమా రు 1.70 కోట్లు నిధులు ఖర్చు చేయనున్నారు. కొత్తపైపులైను ఏర్పాటుకు 17.79 కోట్లు ఖర్చు చేస్తారు. 800కెఎల్ ట్యాంకు నిర్మాణానికి 1.80 కోట్లు ఖర్చు చేస్తా రు. అన్నమయ్య ప్రాజెక్టులో కొత్తగా వర్టికల్ టర్బైండ్ పంపుసెట్ ఒకటి ఏర్పాటు చేసేం దుకు 12 లక్షలు కేటాయించారు. రెండేళ్లపాటు ఈ పనులను నిర్వహణ చేసేందుకు అదనంగా 1.39 కోట్లు కేటాయించారు. మొత్తం పథకం అంచనా వ్యయం 30.12 కోట్లు అని ఇంజనీరింగ్ చీఫ్ జారీ చేసిన సాంకేతిక మంజూరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. త్వరలోనే ఈ పథకం పనులకు టెండర్లను పిలవ నున్నారు. ఈ మేరకు రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖ ఇంజనీరింగ్ ఛీఫ్ పి.ఆనంద రావును మున్సిపల్‌ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ మర్రి రవి కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

### - బీజేపీ నేత, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి

కడప కార్పొరేషన్, నవంబరు 4, ప్రభాతవార్త



రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది. మద్యం మాఫియా నడుస్తోంది. ఎర్రబంగారం స్మగ్లింగ్ జరుగుతోంది. యథేచ్ఛగా నదుల నుంచి ఇసుకను తరలించుకుపోతున్నారని మాజీ మంత్రి బీజేపీ నాయకులు ఆదినారాయణరెడ్డి జగన్ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. చేస్తున్న తప్పుల గురించి ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరిని ఎంపీ విజయసాయిరెడ్డి విమర్శించే హక్కు లేదన్నారు. తప్పుపై తప్పులు చేసిన వారికి మాట్లాడే అర్హత లేదన్నారు. శనివారం కడప రోడ్లు రహదారుల భవనాల శాఖ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో ఆదినారాయణరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వచ్చాక సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. విద్యుత్తు ఛార్జీలను పెరిగిపోయాయయన్నారు. డీజిల్ ధర తగ్గని కారణంగా నిత్యావసర సరుకులు పెరిగాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తున్నామని గొప్పలు చెబుతున్న సీఎం జగన్ అంతకు మంచి రెట్టింపు స్థాయి లో అప్పులు కూడా చేస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నీరు చెట్టు పనులకు బిల్లులు చెల్లించలేదన్నారు. జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ కర్షకులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. జిల్లాలోని 75వేల హెక్టార్లలో సాగు విస్తీర్ణంలో 95% పంటలు వేశారని, పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్షాలు కురవలేదన్నారు. వైకాపా నాయ కులు పర్యటనలు చేయలేదని, పంటలను ఏమాత్రం పరిశీలించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందుల రైతులను పట్టించుకోలేదన్నారు. అరటి సీనియర్ రైతులు ఇబ్బందులు పడుతున్నా రని బాధను వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు అడుగంటాయి. పొలాలను పరిశీ లిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారా యణరెడ్డి, సీనియర్ నేత చలపతి, కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జి మధుసూదన్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, నాయకులు సుబ్బారెడ్డి, శాలి వాహన, శ్రీరంగప్రసాద్, అమర్‌నాథ్‌రెడ్డి, షిండే భాస్కర్, అనంతకేశవ, రామకృష్ణారెడ్డి, శోభాయ్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం 2లో

మహానగరాలకు దీటుగా ప్రొద్దుటూరులో గుండెకు వైద్యం 2లో

# పోలింగ్ బూతులు పరిశీలించిన డిప్యూటీ తహసీల్దార్

కలికిరి, నవంబరు 4, ప్రభాతవార్త:



మండలంలోని మహల్ పంచాయతీలోని పోలింగ్ బూతులను శనివారం కలికిరి మండలం డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ సయ్యద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కొత్తగా తయారు చేసిన ఓటరు లిస్టుపై రాజకీయ పార్టీ నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఓటరు లిస్టులో చేర్పులు, మార్పులపైన కొత్తగా నమోదైన ఓటరు నమోదుపైన ప్రజలతో చర్చించారు. ఓటు విలువపై డిప్యూటీ తహసీల్దారు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మున్వర్ అలీ, మాజీ సర్పంచ్ మహ్మద్ అలీ, కలికిరి మండలం ఐటీడీపీ అధ్యక్షుడు షబ్బీర్ హుసేన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 4, 5వ తేదీల్లో స్పెషల్ కంపైన్ డే

చిన్నమండెం, నవంబర్ 4(ప్రభాతవార్త):



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 32 పోలింగ్‌స్టేషన్‌లో బీఎల్ఓలు వారి వారి పోలింగ్‌స్టేషన్‌లో స్పెషల్ కంపైన్‌డే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ క్రిష్ణానాయక్ తెలిపారు కొత్త ఓటరు జాబితా ఉంచబడిందని, ఓటరు దగ్గర నుంచి ఫారం-6,7,8 అప్లికేషన్లు కూడా స్వీకరించబడునన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

# ఓటర్లు నమోదుపై రెవెన్యూ అధికారుల పరిశీలన

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 4 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని పాతబజారు నందు విఆర్ఒల ద్వారా ప్రత్యేక ఓటర్ల నమోదుపై విఆర్ఒలు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల దృష్ట్యా ఓటర్ల నమోదుకు అర్హులైనవారు స్థానిక తహశిల్దారు కార్యాలయంలో ఈనెల 4 నుండి జనవరి 1 వరకు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ముఖ్యంగా యువకులు కొత్తగా ఓటుహక్కు పొందేందుకు నమోదు కాబడిన ఓటర్లు ఏదేని మార్పులు చేర్పులతో అవకాశం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, ఎల క్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు నిరంజన్, కుమార్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సత్సంగ ఆశ్రమంలో జనసేన నేత అన్నదానం

నందలూరు, నవంబరు 4 ప్రభాతవార్త



మండంలోని ఆడపూరు గ్రామంలో వెలసిన సత్సంగ ఆశ్రమంలో రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ అన్నిదానకల్లా అన్నదానం చాలా గొప్పదని అన్నారు. రాబోవు రోజుల్లో ఆశ్రమం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ప్రతిఒక్కరు కూడా ఆశ్రమం అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు సి.రవిచంద్రరాజు అన్నదాన కార్యక్రమానికి సహకరించి యల్లటూరు శ్రీనివాసరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సింగంశెట్టి నరేంద్ర, ఆకుల చలపతి, నాసిర్‌ఖాన్, మౌలా, చిట్టి భాస్కర్, నారాయణ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటసుబ్బరాజు కుటుంబాన్ని పరామర్శించిన చెవ్వు

చిట్వేలి, నవంబరు 4 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని బాకరాపురం కొత్తపల్లె వద్ద బుధవారం బస్సు- మోటారుబైకు ఢీకొన్న దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వెంకట సుబ్బరాజు కుటుంబాన్ని, గాయపడ్డ కనకరాజును శనివారం ఉదయం వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అన్నివిధాల సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. విలువైన వ్యక్తిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. తదుపరి ఎం.రాచపల్లెకు వెళ్లే ప్రారంభ రహదారి విస్తరణకు ఉన్న అడ్డంకులను సంబంధిత అధికారులతో చర్చించి జెసిబితో తొలగించే ఏర్పాట్లు చేశారు. వేగ నిరోధక సూచనలను ఏర్పాటు చేయించారు. మండల కన్వీనర్‌తో పాటు ఈ కార్యక్రమంలో చిట్వేలి గ్రామ వైసిపి నాయకులు చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు కనీస వేతనాల బోర్డు మెంబర్ మలిశెట్టి వెంకటరమణ, వైసిపి నాయకులు భాస్కర్‌రెడ్డి, ఇరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# చిట్వేలిలో ఓటర్లు వెరిఫకేషన్ కార్యక్రమం

చిట్వేలి, నవంబరు 4 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ నుంచి విడుదలైన ఓటర్ల నమోదు నూతన జాబితా పరిశీలన చిట్వేలి మండలవ్యాప్తంగా తహశిల్దారు శిరీషా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. తొలగింపు, చేర్పులను సంబంధిత బిఎల్ఒల ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులు పరిశీలించే విధంగా ప్రభుత్వం చేపట్టిన వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని సి.కందులవారిపల్లె, కెకె వడ్డిపల్లె, పోలింగ్ బూత్‌ల పరిధిలో బిఎల్ఒ సుభద్రమ్మ, విఆర్ఒ పార్వతి, ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ తరపున కాకర్ల నాగార్జుననాయుడు, ఉపసర్పంచ్ బాలు రెడ్డయ్య, దేరంగుల వెంకటేశ్, యామల నరసింహులు, బుంగటావుల నాగార్జున, తుంగా కిరణ్‌లు పాల్గొని ఓటరు జాబితాను పరిశీలించారు. పార్టీ ప్రతినిధులకు ప్రాతినిథ్యం కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ఓటర్ల జాబితాలో స్పష్టత ఉంటుందని టిడిపి యువ నాయకులు కాకర్ల నాగార్జున అన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి : జడ్జి ప్రియదర్శిని



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 4 ప్రభాతవార్త

బాలికలు బాల్య వివాహాల పట్ల జాగ్రత్తలు, అవగాహన కలిగి ఉండాలని సివిల్‌కోర్టు జడ్జి ప్రియదర్శిని అన్నారు. శనివారం రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతి గిరిజన పాఠశాలలో బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయస్సు తక్కువ ఉన్న సందర్భంలో బాలికలు బలవంతపు వివాహాలను త్రునీకరించి అవసరమైతే పోలీసులను కోరాలని అన్నారు. ముఖ్యంగా మొదటి నుంచి వివాహా వయస్సు సక్రమంగా ఉన్నప్పుడే బాధ్యతగా మసులుకోవాలని తల్లిదండ్రులకు నిబంధనలను తెలియజేయాలని ముఖ్యంగా బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని అన్నారు.

# లక్కీడ్రా తీస్తున్న మణి ప్రకాష్

మైదుకూరు నవంబర్ 4, ప్రభాతవార్త



మైదుకూరు ఆర్టీసీ డిపో పోరుమామిళ్ల - కడప బస్సుల్లో ప్రయాణించి లక్కీ డ్రా పెట్టెలో టికెట్స్ వేసిన ప్రయాణికులకు శనివారం సాయం త్రం 4 గంటలకు డిపో మేనేజర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఇం చార్జ్ మణి ప్రకాష్ చేతుల మీదుగా డ్రా తీయడం జరిగింది. ఈ డ్రా లో 1,అనిల్ కుమార్ (మైదుకూరు) 2, శ్రీదేవి (కడప)3, మేరీ (కడప) లు ఎంపి కయ్యారు. గిద్దలూరు - మైదుకూరు రూట్ నందు (1)ఎస్. సాయి వాణి (మహబూబ్ నగర్) (2) ఎం నవీన్ (కొత్తపేట) (3) ఎం సారధి (సంజీవ్ నగర్) ప్రయాణికులు విజేతలుగా ఎంపికయ్యారు. అనంతరం డిపో మేనే జర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ అక్టోబర్ 16వ తేదీ నుండి 30 తేదీ వరకు మైదుకూరు డిపో బస్సుల్లో ప్రయాణించి డ్రాలో గెలుపొందిన ప్రయాణికులకు ఈ బహుమతులు అందించడం జరుగుతుందని బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. గెలుపొందిన విజేతలకు శుభాభివందనములు తెలియజేశారు. లక్కీ డ్రాలో డిపో సిబ్బంది ఏ. మంజుల (ట్రాఫిక్ సూపర్నెండెంట్) కుమారి సరోజమ్మ, వెంకటేశ్వర్లు జయమ్మ డిసి(ఇ) ఉన్నారు.

# అఖిలపక్ష కమిటీపై అభాండాలు తగదు

కడప వైద్యవిభాగం, నవంబరు 4, ప్రభాతవార్త



యాకూబ్ సాహెబ్ మసీదు స్మశానికి సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో కూడిన అఖిలపక్ష కమిటీ నాయకుల సమావేశం రహమతీయ ఫంక్షన్ హాలులో శనివారం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ యాకూబ్ సాహెబ్ మసీదుకు చెందిన స్మశానానికి చెందిన విషయంలో అఖిలపక్ష కమిటీ నాయకులు ఎక్కడ దాక్కున్నారని వైసీపీ నాయకులు ఎగతాలి, ఎద్దేవా చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత సోమవారం అఖిలపక్ష కమిటీ నాయకులు కలెక్టరును కలిసి రోడ్ల విస్తరణకు అభివృద్ధి కార్యక్రమాలకు అఖిలపక్ష కమిటీగా మేము వ్యతిరేకం కాదని అందుకు సహకరిస్తా మని కలెక్టర్‌కు తెలిపారు. స్మశానానికి సంబంధించి అర్జీ ఇచ్చినప్పుడు కలెక్టర్ సానుకూలంగా స్పందించి కమిషనర్ గారితో అఖిలపక్ష కమిటీ నాయకులతో చర్చించి ఆమోదకరమైన పద్ధతిలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందున అంత వరకు ఆందోళన కార్యక్రమాలు చేయొద్దని కలెక్టరు సూచించినందున అఖిలపక్ష కమిటీ వారు మౌనంగా ఉన్నామన్నారు. మూ యొక్క మౌనాన్ని చేతకాని తనంగా భావించి సోషల్ మీడియాలోనూ మీడియా లోనూ ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. అఖిలపక్ష కమిటీని విమర్శించే వారు యాకూబ్ సాహెబ్ మసీదు స్మశానికి చెందిన సమాధాఉలకు ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటారని చెబితే మేము కూడా వారిని స్వాగతిస్తాం, అభినందిస్తామన్నారు. సమాధులు దెబ్బతినకుండా స్మశానాన్ని కాపాడేందుకు అఖిలపక్ష కమిటీ కృతనిశ్చయంతో ఉంది. అందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని చెప్పారు. సమావేశంలో అమీర్‌బాబు, నజీర్, ఎస్ఏ సత్తార్, నిసార్, సలా వుద్దీన్, అలీఖాన్, దస్తగిరి, అక్రం, జాకీర్, మౌలానా, అల్లాహ్ బకాష్ పాల్గొన్నారు.

# నా బిడ్డను నాకు ఇప్పించండి... ఎస్పీకి వివాహిత వేడుకోలు

కలికిరి, నవంబరు 4, ప్రభాతవార్త



తన బిడ్డను తన భర్త నుంచి తనకు ఇప్పించాలని ఎం.మహేశ్వరి అన్న మయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావును వేడుకుంటూ వినతిపత్రం అందజేశారు. వివరా లిలా ఉన్నాయి. కలికిరి పంచాయతీ గిరిజనకాలనీకి చెందిన చిన్ననాగయ్య కుమార్తె ఎం.మహేశ్వరిని గత 2013లో నంద్యాల జిల్లా పాములపాడుకు చెందిన కె.నరేష్‌తో వివాహం జరిగింది. ఆ సమయంలో పెళ్లి ఖరుఉ్చలకు గాను రూ.3లక్షలు కట్నంగా ఇవ్వడం జరిగింది. వీరిద్దరి దాంపత్యం కొద్ది రోజులు సజావుగా జరగడం వారికి ఒక కుమారుడు జన్మించడం జరిగింది. గత కొద్ది రోజులుగా మరో రూ.5లక్షలు అదనపు కట్నం తేవాలని భర్త నరేష్, మామ సుంకన్న, అత్త, బావలు సుధాకర్, రమేష్, గణేష్‌లు, వారి భార్యలు అంజమ్మ, రంగమ్మ, గీతలు అదనపు కట్నం తేవాలని హింసించడంతో వివాహిత కలికిరి గిరిజనకాలనీలోని తన పుట్టింటికి వచ్చింది. జులై నెల 21వ తేదీ తన భర్త కలికిరి గిరిజనకాలనీకి చెందిన తాను మారానని తన కుమారున్ని పీలేరు భువన పాఠశాలలో చేర్పించాడు. జులై 22న తన భర్త తనకు చెప్పకుండా పీలేరు పాఠశాలకు వెళ్లిన తన కుమారున్ని బలవంతంగా పాములపాడుకు తీసుకెళ్లడం జరిగింది. తన బిడ్డను తీసుకురమ్మని తన భర్త, బంధువులకు చెబితే చంపుతామని బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన బిడ్డను తీసుకెళ్లడంపై పీలేరు పీఎస్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు తన భర్త నుంచి తన బిడ్డను తనకు అప్పగించలేదని వివాహిత ఫిర్యాదులో పేర్కొంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా ఎస్పీ దొరగారు స్పందించి తన చిన్న బిడ్డను తన భర్త నుంచి తనకు ఇప్పించాలని వేడుకుంటోంది.

# ప్రజారక్షణ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 4, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు సీపీఎం కార్యా లయంలో శనివారం విజయవాడలో 15వ తేదీ జరిగే ప్రజారక్షణ బహి రంగ సభను జయప్రదం చేయాలని పోస్టర్ విడుదల చేయడం జరిగిం దని సీపీఎం నాయకులు తెలిపారు. అనంతరం సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో బీజేపీ 2వ సారి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తోంది. ఈ కాలంలో ప్రజలకు సంబంధించిన ఆస్తులన్నీ ప్రైవేటు వారికి అప్పజెప్పడం ఏపీకి విభజనలో హామీలు నెరవేర్చకుండా ఇబ్బందులకు గురి చేయడం రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదు, కడప జిల్లా స్టీల్ ప్లాంట్ లేదు. రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. రైతు లను ఆదుకోవాల్సిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చేతులెత్తేశాయి. బీజేపీ ఏది చెబితే దానికి తానా తందానా అని రాష్ట్రంలో ఉన్న వైసీపీ అడుగులకు మడుగులు ఒత్తుతోంది. ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ జనసేన, బీజేపీ సంకలో కూర్చొని ఊరేగుతున్నాయన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరించి మిమ్మల్ని ఇంటికి సాగనంపే దానికి ప్రయత్నం చేస్తామని దీనిలో భాగంగా రాష్ట్రమంతా బస్సు యాత్ర జరుగు తుంది. 15న విజయవాడలో పెద్దఎత్తున బహిరంగ సభ కూడా నిర్వహిస్తు న్నామని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రొద్దుటూరు పట్టణ ప్రజానీకాన్ని కార్మిక వర్గాన్ని పేదలను పేరు పేరునా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముం తాజ్ బేగం, లక్ష్మీదేవి, భానుమతి, సీపీఎం నాయకులు శేఖర్ శీను పాల్గొన్నారు.

# బంతిపూలు ధరలు లేక రైతు దిగాలు

రామసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని బంతిపూలు వేసిన రైతులకు ధరలు లేక వారం రోజులుగా ధరలు తగ్గుముఖం పట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వారం క్రితం కిలో బంతిపూలు ధర రూ.20లు పలికేవి. ప్రస్తుతం కిలో పూలు ధర రూ.2, 3ల పలుకుతున్నాయి. దీంతో పూల రైతులు దిగాలు చెందుతున్నారు. మండలంలోని పలు పంచాయతీల్లో తిరుమల రెడ్డిపల్లె, ఉలపాడు, చొక్కాండ్లపల్లె, చెంబకూరు, నారిగానిపల్లె, కాప్పల్లె పంచాయితీల్లో అధికంగా బంతిపూల సాగు విస్తారంగా పండించారు. ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు. ప్రకృతిని నమ్ము కొని భూమిపై ఆధారపడి ఒక పంట పోతే మరోపంట వస్తుందన్న ఆశతో రైతులు పూలపంట వేసి దిగుబడి బాగా వచ్చినా పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం, చేసిన అప్పుడు తీర్చలేక అప్పులు పలైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పూల రైతులు కోరుతున్నారు.

# మహిళల ఆత్మ గౌరవం కించపరచడం వైసిపి సంస్కృతి కాదు

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 4, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తనకుగాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు గాని మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడడం వైసిపి సంస్కృ తి కాదని మహిళల గౌరవానికి భంగం కలగకుండా చూసే సంస్కృతి వైసిపిదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం నందం సుబ్బ య్య భార్య అపరాజిత టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మోనికా రెడ్డిల వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నందం సుబ్బయ్య భార్య అపరాజిత వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు. నందం సుబ్బయ్య హత్య కేసులో బెనర్జీ ముద్దాయి కావడంతోనే అపరాజిత ప్రతీకారంతో బెనర్జీ పై హత్యాయత్నానికి పాల్పడేలా ప్రవీణ్ ను ఉసిగొలిపిందని తమ విశ్వాసం అన్నారు.అంతే కాని వైసిపి నాయకులు అపరాజిత ఆత్మగౌరవానికి భంగం కలిగేలా మాట్లాడలేదని తెలిపారు. ప్రవీణ్ సతీమణి మౌనిక రెడ్డి మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచలే మాట్లాడిన ఎవరైనా పతనం కాక తప్పదు అన్న మాటల్లో వాస్తవం ఉందన్నారు. కానీ బెనర్జీ పై అత్యాయత్నం లో భర్త ప్రవీణ్ రెడ్డికి సంబంధం లేదని అనడం అసత్యం అన్నారు. బెనర్జీపై అత్యాయత్నానికి పాల్పడిన తెలుగు యువత నాయకులు భరత్ రెడ్డి రాము ప్రవీణ్ రెడ్డి అను చరులు కాదా అని ప్రశ్నించారు. గతంలో టిడిపి మహిళా అధ్య క్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ మోసం చేసిందంటూ డ్వాక్రా మహిళలు న్యాయం చేయాలని మీ ఇంటి వద్దకు వస్తే వారిపై విచక్షణారాహితంగా దాడి చేయ డం మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరచడం కాదా అని ప్రశ్నించారు. మోనికా రెడ్డి చెప్పిన మాటలు ప్రవీణ్‌రెడ్డికి వర్తిస్తాయని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రజా స్వామ్యంలో ఉన్నామని ప్రజలు ఎవరికి ఓటు వేసి గెలిపిస్తారో రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో స్పష్టమవుతుందని పేర్కొన్నారు సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి సుచరిత పాల్గొన్నారు.

# జనాదరణ పొందుతున్న చల్లా రాజగోపాల్ అన్నదానం

ప్రొద్దుటూరు నవంబర్ 4, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకృష్ణాలయ యాదవ సేవ కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం రోజురోజుకు జనాదరణ పొందుతోంది అనే అభి ప్రాయాన్ని పలువురు వ్యక్తం చేశారు. ప్రతి వారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్ల రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతి శనివారం తో పాటు ప్రతినెల పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు పట్టణంలోని పాదచారులకు ప్రయాణికులకు నిరాశ్రయులకు నిరుపేదలకు ఈ అన్నదాన కార్యక్రమంతో వారి కడుపునిండా భోజన ఏర్పాటు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో తన శక్తి ఉన్నంత మేరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నవారు కడుపునిండా భోజనం చేసి వారి సంతృప్తి వ్యక్తం చేశారు కార్యక్రమంలో మూరబోయిన శ్రీనివాస యాదవ్, సీతం పల్లి రమణ, నల్లం రవిశంకర్ యేసునాథరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు రామచంద్ర రాజు, బోడెం ప్రసాద్, శివ పాల్గొన్నారు.

# మహానగరాలకు ధీటుగా ప్రొద్దుటూరులోనే గుండెకు వైద్యం



ప్రొద్దుటూరుఅర్బన్, నవంబర్ 4, ప్రభాతవార్త

అత్యాధునిక పరికరాలతో మహా నగరాలకు దీటుగా ప్రొద్దు టూరు లో ఇటీవల ద్రితి గుండె ప్రసూతి ఆసు పత్రి ప్రారంభించబడి అక్టోబరు 25 నుండి క్యాథ్ ల్యాబ్ సౌకర్యం ప్రారం భమై శనివారం 55 సంవత్సరాల వయస్సుగల దొరసానిపల్లె వాస్తవ్యులు గుండె నొప్పి ఆయాసంతో ద్రితి హాస్పి టల్కు రావడంతో డాక్టర్ వెంకట చెంచెయ్య పరీక్షించి గుండెపోటు అని యాంజి యోగ్రామ్ ద్వారా నిర్ధరణ చెసి, వెంటనే (గంట లోపు) ఇంజెక్షన్ ట్రీట్మెంట్ కూడా అవసరం లేకుండా కొరనరి రక్తనాళాలలో స్టంటు అమర్చారు. యాంజియోప్లాస్టీ పేషంట్ కు గుండెనొప్పి, ఆయసం పూర్తిగా తగ్గటంతో సంతోషం వ్యక్తపరిచారు. గుండెపోటుకే కాక గుండె లయ అపశ్రుతులకు చేసే అరుదైన పర్మినెంట్ ఫేస్ మేకర్ ఇన్ సెషన్ కూడా ఇక్కడ జరగడం గమనార్హం. డాక్టర్ వెంకట చెంచయ్య ఇన్ టర్ వెన్షనల్ కార్డియాల జిస్ట్ నారాయణ హృదయాలయ బెంగుళూరు మాట్లడుతూ గుండె నొప్పిని అశ్రద్ధ చేయవద్దు అని నొప్పి వచ్చిన గంటలోపు స్టంట్ ను అమర్చగలిగితే గుండె పటుత్వాన్ని 100 కాపాడవచ్చు అని ఈ అవకాన్ని ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించు కోవలసిందిగ, ఇక పై గుండెపోటు నిర్ధరణకు గాని, ట్రీట్ మెంటకుగాని మహానగరాలకు వెళ్లవలసిన అవసరం లేదని ఇక్కడే తమ ద్రితి హాస్పిటల్ ఆ పరికరాలు అన్ని ఉన్నాయన్నారు.

# సోమాపురంలో కోలాటం, గజపూజ కార్యక్రమం

మైదుకూరు నవంబర్ 4, ప్రభాతవార్త



మైదుకూరు నియోజకవర్గం సోమపురం గ్రామంలో శనివారం రాత్రి కోలాటం గజ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కోలాటం భజన గురువు గవిరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గత 5నెలల నుండి ఎంతో ఉత్సాహంగా నేర్చుకున్న ఈ కోలాట భజనకు చుట్టూ ప్రక్కల గ్రా మాల నుండి తిలకించిడానికి అశే షంగా జనం వచ్చారు. పౌరానీకానికి పెట్టింది పేరు సోమా పురమణి అలాంటి సోమాపురంలో ఎందరో కలకారులు జన్మిచారని అలాం టి గడ్డమీద ఇప్పటికి మరిచి పోలేని విధంగా ప్రతి సంవత్సరం ఒక కార్యక్రమం జరగడం గొప్ప విశేషమని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# సీఎంకు బేడా బుడగ జంగం నేతలు కృతజ్ఞతలు

కడప కార్పొరేషన్, నవంబరు 4, ప్రభాతవార్త



బేడ, బుడగ జంగాలను యథావిధిగా ఎస్సీలుగా కొనసాగించాలని అసెంబ్లీ లో జగన్ సర్కార్ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించి నందుకు కృతజ్ఞతా భావంతో బేడ బుడగ జంగం హక్కులు పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యల మర్తి మధు ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జునలు హాజరైనట్లు బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి కడప జిల్లా నాయకులు పస్తం అంజి పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన కడప ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్‌బాబు, టీటీడీ బోర్డు మెంబర్ మాసీమా బాబులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మోతే పెద్ద జమ్మయ్య, డి.శంకర్, ఆంజనేయులు, లక్ష్మయ్య, శ్రీను, చంద్రశేఖర్, మంతయ్య, కె.రాయుడు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రొద్దుటూరు రూరల్, నవంబర్ ప్రభాతవార్త



సంక్షేమం, అభివృద్ధి చంద్ర బాబు తోనే సాధ్యమని మాజీ శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా యువనాయకులు నంద్యాల కొండారెడ్డి అన్నారు. శనివారం వారి ఆధ్వర్యం లో 4 వ రోజు కాల్వకట్ట వీధి నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం స్థానిక గోపవరం పంచాయతీలోని కాల్వకట్ట వీధిలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలోని మాహాశక్తి పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిన స్త్రీకి ఆడబిడ్డనిధి కింద నెలకు 1,500 లు, తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొకరికి ఏడాదికి 15,000 లు,"దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం,"ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ టికెట్టులేని ప్రయాణం,"యువగళం" పతకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ప్రతి నిరుద్యోగికి 'యువగళం నిధి' కింద నెలకు రూ.,3,000 లు, ఇంటింటికీ మంచి నీరు" తదితర పథకాలను అందిస్తామని వివరించారు. వైసీపీ చేసే అరాచక పరిపాలనను ప్రజలకు తెలియ జేస్తూ రాబోయే ఎన్నికలలో జగన్ ప్రభుత్వాన్ని పతనం చేయాలని తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబునాయుడుని మళ్ళీ ముఖ్య మంత్రిని చేస్తే రాష్ట్రంలో అభివృద్ధితో పాటు పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు రాజుపాలెం మాజీ మండల అధ్యక్షులు రామచంద్ర రెడ్డి తెలుగు యువత ఉపాధ్య క్షుడు సునీల్‌కుమార్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో వక్ఫ్ బోర్డు స్థలాలు పరిశీలన

ప్రొద్దుటూరు నవంబర్ 4, ప్రభాతవార్త



ఇన్సాఫ్ ఫిర్యాదుతో ప్రొద్దు టూరు లో వక్ఫ్ బోర్డు స్తలాలు పరిశీలన ౹- ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ ఈసందర్భంగా ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ ప్రొద్దు టూరులొ వక్ఫ్ బోర్డు ఆస్తుల ను ఆక్రమణదారుల నుండి కాపాడాలని ఇన్సాఫ్ ఆధ్వర్యంలో జిల్లా వక్ఫ్ బోర్డు అధికారికి ఫిర్యాదు చేయగా వక్ఫ్ బోర్డు ఇన్స్పె క్టరు వశీం అక్రం స్పందించి నేడు ప్రొద్దుటూరు ప్రాంతాలలో వక్ఫ్ బోర్డు స్తలా లను పరిశీలన చేయడం జరిగింది. యంజి ఆటో నగర్ లో గల సర్వే నంబ రు 565 లొ 73 సెంట్ల వక్ఫ్ బోర్డు భూమి కలదు ఈ భూమిని కొందరు ఆక్ర మ ణ దారులు ఆక్రమించడం జరిగింది ఈ భూమి సర్వే చేయించి హద్దులు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసి వక్ఫ్ ఆస్తులను కాపాడాలని జిల్లా వక్ఫ్ బోర్డు అధికా రికి ఫిర్యాదు చేయగా ఆయన స్పందించి నేడు పరిశీలనకు రావడం జరిగింది అని ఆయన జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టరుకి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టరు మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయితీ కార్యదర్శి గురుమోహన్‌ని కలిసి పంచాయితీ పరిధిలోని వక్ఫ్ భూములకు సంబంధించి చర్చించి అనంతరం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మోడంపల్లి గ్రామపొలం, మరియు కొత్తపల్లి గ్రామ పొలంలో చాలా చోట్ల వక్ఫ్ భూములు కలవు వీటిలో ఆటోనగర్ లో 565 సర్వే నంబరులో 73 సెంట్ల స్థలం వక్ఫ్ బోర్డు భూమి అని ఈ భూమిని కొందరు ఆక్రమణదారులు ఆక్రమించారని ఆయన అన్నారు ఈ భూమిని త్వరలో సర్వే చేసి హద్దులు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు వక్ఫ్ భూమి లొ కొందరు ఆక్ర మించి ఇంటి నిర్మాములు చేసిన వారికి పంచాయితీ కార్యాల యం నుండి రెండు నోటీసు ఇవ్వడం జరిగింది త్వరలో మూడోవ నోటీసు ఇచ్చి తగు చర్యలు చేపడతామని ఆయన అన్నారు మిగతా వక్ఫ్ భూములను పరి శీలన చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ చట్టం ప్రకారం పరి రక్షణ కొరకు వక్ఫ్ స్థలాలు ఆక్రమణ దారుల నుండి పరిరక్షణ చేసి,ప్రహరీ గోడను ని ర్మించి సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు కార్యక్రమంలొ ఇన్సాఫ్ సమితి సభ్యులు బాబా ఫక్రుద్దీన్, మాబ్బాష, రాజు, హుసేన్. బాష పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకి చంద్రబాబు భరోసా

ప్రొద్దుటూరు నవంబర్ 4, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గం గోకవరం పంచాయతీ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీలో టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మౌనిక రెడ్డి సోదరి హరిత రెడ్డి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో శనివారం ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్తల సుబ్బారెడ్డి, మార్తల ప్రతాప రెడ్డి, గాలి భాస్కర్ రెడ్డి, నారా శెట్టి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కిట్టు, భాష, శీను, కస్తూరి నాగ రాజు, పెద్దన్న, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ప్రొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ,, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, 40 వార్డ్ లక్ష్మీదేవి అమృత నగర్ భానుమతి, రమా రెడ్డి ,14 వార్డ్ మస్తాన్ గోలే, 37 వార్డ్ పొట్టిపాటి గంగాధర్, కృష్ణారెడ్డి, మధుబాబు దేవాంగ కమిటీ సభ్యులు, టీఎన్టీయుసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర, 6 వార్డ్ మైనార్టీ నాయకుడు కమాల్ భాష, పూల వెంకటేష్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, నంగునూరు పల్లె గురప్ప, 34 వార్డ్ గోదిన రాఘవ, 8 వార్డ్ కరిముల్లా, పెన్నా నగర్ మాజీద్, మేరువ మూర్తి, హొటల్ మధు, గోపవరం దగ్గుటూరి గౌస్ మొహి ద్దిన్, భగత్‌సింగ్ కాలనీ పట్నం మాబాషా,13 వార్డ్ పల్లా రాజు, టిడిపి నాయ కులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# నందం అపరాజిత ఆత్మ గౌరవానికి భంగం కలిగించలేదు

## వైసిపి దళిత నేత గోసా మనోహర్

ప్రొద్దుటూరు నవంబర్ 4, ప్రభాతవార్త



నందం అపరాజిత ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని వైసిపి దళితనేత గోసం మనోహర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను నందం సుబ్బయ్య భార్య అపరాజిత పై నిరాధారమైన ఆరోపణలు చేసి ఆమెను ఆమెఆత్మ గౌరవాన్ని కించపరిచినట్లు ఆరోపించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ నాయకుడు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అలాంటి సంస్కృతి నేర్ప లేదన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో అపరాజితను అగౌరవపరచినట్లు తప్పుగా అర్థం చేసుకున్నారని వివరించారు. తన భర్త నందం సుబ్బయ్య హత్య కేసులో ముద్దాయిగా ఉన్న వైసిపి దళిత నేత బెనర్జీపై హత్యాయత్నంలో ప్రతీకారంతో ప్రవీణ్ మూసిగొలిపిందన్న భావన తోనే వ్యాఖ్యలు చేశామని వివరించారు.

# మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

చిన్నమండెం, నవంబర్ 4(ప్రభాతవార్త):



చిన్నమండెం టౌన్ మెయిన్‌బ జార్‌లో ఉండే మాజీ సర్పంచ్ నూ ర్ బాషా బైక్‌పై వెళ్తూ ప్రమాదం కా వడంతో కాలు విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న రాయచోటి నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి మాజీ సర్పంచ్ నూర్ బాషా ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ అధ్యక్షులు నరసింహారెడ్డి, గ్రామ నాయకులు బాసిద్‌ఖాన్, షాహబుద్దీన్‌ఖాన్, బాకీ వుల్లాఖాన్, సిరాజ్‌అలీఖాన్, తాజుద్దీన్ ఖాన్, నాగభూషణం, జిలానీ, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్ పోయినవి**

షేక్ ఖాజాబాను, భర్త షేక్ బళ్లారి అహమ్మద్ బాష, డోర్.నెం. 17/548, నడింపల్లి స్ట్రీట్, ప్రొద్దుటూరు టౌన్ మరియు మండలం. కడప జిల్లా ఆం.ప్ర. ఇంటి నుండి గాంధీరోడ్డులో ఆటో లో ప్రయాణిస్తుండగా నా ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 2841/1990 పోయినది. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేయగలరు.

## జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ళస్థలాలు ఇవ్వడం సంతోషం

ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర డిప్యూటి ప్రధాన కార్యదర్శి అక్కులప్ప

మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :



అక్రిడేషన్ జర్నలిస్టులకు ఇళ్ళ స్థఆలు పంపిణీ చేయాలని రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయించడం అభినందనీయమని ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర డిప్యూటి ప్రధాన కార్యదర్శి బండపల్లె అక్కులప్ప నేడొక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో ప్రకటించిన పార్టీ ఎన్నికల ప్రణాళి కలోనే జర్నిటిస్టులకు ఇళ్ళ స్థలాలు అనే అంశాన్ని చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే జర్నలిస్టులు ఎక్కువ మంది లబ్ది పొందే విధంగా అక్రిడేషన్ అనే పదం తొలగించి ఉత్తర్వుల్లో తొలగించాలని ఆయన కోరారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ పాలసీని రూపొందించడంలో ఉన్నత అధికార యంత్రాంగం విఫ లమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి జర్నలిస్టుకు మేలు జరగాలంటే ఇళ్ళస్థలాల లబ్దిదారుల ఎంపికకు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, అధికారులతో జిల్లా స్థాయి, మండలస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అక్రిడే షన్‌తో సంబంధం లేకుండా స్థానికంగా పనిచేస్తున్న వారందరికి లబ్దిపొందేందుకు వీలుగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## పురందేశ్వరీ హఠావో...ఏపి బిజెపి బచావో

వైద్యులసంఘం రాష్ట్ర కార్యదర్శి ఏవి.సుబ్బారెడ్డి

మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త:



పురందేశ్వరీ హఠావో ఏపి బిజెపి బచావో అంటూ వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఏపి అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏవి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో ఏబివిపి ఏపి జాయింట్ సెక్రటరీగా రెండు పర్యాయాలు, బిజెపి అనంతపురం జిల్లా ఇన్‌చార్జిగా ఐదేళ్ళు పనిచేశానని తెలిపారు. రాజంపేట జిల్లా అధ్యక్షునిగా నాలుగేళ్ళు, రెండుపర్యాయాలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేసి, 2010లో రాయలసీమ ఈస్ట్ నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా బిజెపి తరపున పోటీ చేశానన్నారు. అయి తే పురందేశ్వరీ పలు పార్టీలు మారుతూ కాంగ్రెస్ నుంచి టిడిపి, టిడిపినుంచి కాంగ్రెస్, తరువాత బిజెపి అంటూ పార్టీలు మార్చడమే కాకుండా పార్టీకోసం పనిచేశారా అంటే పదవులు అనుభవించారు. కాని పార్టీ సిద్ధాంతాలు అవలంభిం చడంలో విఫలం చెందారు. 30, 40ఏళ్ళుగా పార్టీ కోసం నిబద్దతతో పనిచేస్తు న్న వందలాది మంది కార్యకర్తలను ఉద్దేశపూర్వకంగా వేధిస్తూ అవమానిస్తూ, బాధ్యతలు తగ్గిస్తూ వంటి పనులు చేయడం హేయమైన చర్య అన్నారు. పార్టీ నియమ నిబంధనలకు అనుకూలంగా పార్టీ చేయాల్సిన స్థానంలో ఆమె ఉన్నా సొంత మనుష్యులు భర్త చెప్పినట్లు చేయడం పార్టీ క్రమశిక్షణను తప్పినట్లు కాదా ఆయన ప్రశ్నించారు. క్రమశిక్షణ పేరుతో పలువురి పార్టీ నాయకులను, కార్యకర్తలను తొలగించే బిజెపి పార్టీ ఇటువంటి స్వార్థపరులను తొలగించలేకపోతోంది అంటూ ఆవేదన చెందారు. అందుకే పార్టీనుంచి స్వార్థపరుల నుంచి కాపాడుకుందాం అని పురందేశ్వరీ హఠావో ఏపి బిజెపికో బచావో అని అన్నారు.

## గురుకుల పాఠశాలలో ఓటర్ల వెరిఫికేషన్

మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :



పట్టణంలోని గురుకుల పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఓటర్ వేరిఫికేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి ఆధ్వర్యంలో 1, 2వ వార్డుల్లో ఓటర్ వెరిపై అధికారి చంద్రశేఖర్, బిఎల్‌ఓలతో నిర్వహించారు. ఈ వెరిపికేషన్‌లో బూత్ యూనిట్ ఇన్‌చార్జులు వెంకటరమణారెడ్డి, కంచెర్ల మల్లికార్జుననాయుడు, బూత్ కన్వీనర్లు మంగళ ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## మదనపల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన

ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏపిరెడ్డి

మదనపల్లెక్రైం, నవంబర్ 4 ప్రభాతవార్త :



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏపి స్కూల్ అసిస్టింట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షులు ఏపి రెడ్డి విచ్చేశారు. స్కూల్ లోని వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ పీఈటిలకు వచ్చే డిఎస్‌సిలో 3వేల పోస్టులు ఇవ్వాలని రాష్ట్ర సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకెలుతామని తెలిపారు. నిరంతరం వ్యాయామ ఉపాధ్యాయులు సమస్యలపై రాష్ట్రంలో కృషి చేస్తామని ఏపి తెలిపారు. ఈకార్యక్రమంలో స్కూల్‌గేమ్స్ కార్యదర్శి వసంత, జిల్లాస్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ కన్వీనర్ నరేష్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు దేవకమ్మ, లత, భారతిలుపాల్గొన్నారు.

## జ్ఞానాంబిక కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

మదనపల్లెక్రైం, నవంబర్ 4 ప్రభాతవార్త :



పట్టణంలోని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో శనివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. ఈ శిబిరంలో తమ కళాశాలకు చెందిన 111మంది విద్యార్థులు రక్తదా నం చేశారన్నారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గురుప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదానికి గురై, శస్త్రచికిత్సలు చేయించుకునే వారికి రక్తం అవసరం వస్తుందన్నారు. అలాంటి వారికి రక్తం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వాసుపత్రి రక్తనిధి కేంద్రం వైద్యురాలు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్ మల్లికార్జున, డిప్యూటి మేనేజర్ శ్రీధర్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ మునీంద్రనాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూమెంటు ఇండియా వారి ఆధ్వర్యంలో వాక్‌ఫర్ ఫ్రీడమ్ కార్యక్రమం

పీలేరు, నవంబరు 04 ప్రభాతవార్తః




మూమెంటు ఇండియా వారి ఆధ్వ ర్యంలో శనివారం గ్రామజ్యోతి సొసైటీ వారి ఆదేశాల మేరకు దేశంలోని పలు ప్రాంతాలలో వాక్‌ఫర్ ఫ్రీడమ్ అనే కార్యక్రమం పీలేరులో షీ సంస్థ ఆధ్వ ర్యంలో చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా సంస్థ అద్యక్షురాలు డాక్టర్ పీవీఎస్ లక్ష్మీ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను అరికట్టడంపై వాక్‌ఫర్ ఫ్రీడం అనే కార్యక్రమాన్ని పరిసర ప్రాంతాల్లోని విద్యాసంస్థలు వీఎస్ఎన్, శ్రీభువన విద్యాలయం, సాధన పాఠశాలల్లో అవేర్నెస్ ప్రోగ్రాంని విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో పని చేస్తున్న స్వచ్ఛందసంస్థల అందరిని గ్రామజ్యోతి సొసైటీ మద నపల్లె వారు సమావేశపరిచి మదనపల్లెలోని వెలుగు పాఠశాలలో మదనపల్లె జిల్లా జడ్జి అబ్రహంగారి చేతులు మీదుగా కార్యక్రమం నిర్వాహకులకు సన్మానం చేసి మెమోంటోలు బహుకరించడం జరిగింది. ఇందులో భాగంగా షీ సంస్థ అధ్యక్షు రాలు డాక్టర్ పీవీఎస్ లక్ష్మీకి ఘన సన్మానం చేసి అభినందించారు.

## మరాఠా రాష్ట్ర పాలకమండలి సభ్యులుగా రెడ్డివినోద్

రామసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలానికి చెందిన రెడ్డివినోద్‌ను మరాఠా రాష్ట్ర కార్యవర్గ పాలకమండలి సభ్యులుగా నియమితులయ్యారు. రామసముద్రం మండలంలోని ఆంజనేయస్వామి కాలనీలో నివాసం ఉన్న పవార్ లక్ష్మణ్‌రావు కుమారుడు పవార్ రెడ్డివినోద్‌ను ఏపి మరాఠా అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ పాలక మండలి సభ్యులుగా నియమితులైనట్లు ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు వినోద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు అసోసియేట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కోడిపందెంరాయుళ్ళు అరెస్టు

రామసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త :

మండలంలోని పెద్దకురపల్లె పంచాయితీ నారేవారిపల్లె సమీపంలోని అడ్డకొండలో కోడిపందెం ఆడుతున్న ఐదుమందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. కర్నాటక రాష్ట్రం పులగూరకోటకు చెందిన పి.నరసింహులు, అనేపల్లెకు చెందిన లోకేష్, ఆవులపల్లెకు చెందిన తలారి గోపాల్, ముతకపల్లెకు చెందిన కెఎం.నాగరాజు, పుంగనూరులోని దిగువపల్లెకు చెందిన ఎన్.రెడ్డిప్రభాస్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే వారినుంచి రూ.4350లు నగదు, రెండు కోడిపుంజులను స్వాదీనం చేసుకొన్నట్లు తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన శనేశ్వరాలయం

రామసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో వెలసిన శనేశ్వరాలయంలో శనివారం ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పంచామృతాభిషేకాలు పూజారి నాగార్జున ఆధ్వ ర్యంలో నిర్వహించారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరింపచేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామికి పలు రకాలు పూలతో అలంకరించి మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

రామసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త :

మండలం కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో నేడు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు రమాదేవి వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ యల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలోని రమాదేవి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి తరపున పేద ప్రజల కోసం ఈ క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా చికిత్సలు చేసి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున పేద ప్రజలు పాల్గొని మా వైద్యశిబిరనానికి వచ్చి సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎంపిడిఓ అధికారులతో అత్యవసర సమావేశం

రామసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త:

మండలస్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో శనివారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ నారాయణస్వామి ఆద్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8న జిల్లా కలెక్టర్ గిరిషా పిఎస్ పర్యటన ఉన్నందున ప్రతి అధికారి పూర్తి సమాచారంతో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

## ఓటర్ల సవరణలో బిఎల్‌ఓలతో క్యాంపు

రామసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త :



మండలంలోని చెంబకూరు గ్రామ పంచాయితీ కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఓటర్ల జాబితాలో సవరణ కోసం బిఎల్‌ఓల ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపును రెండు రోజులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకునేందుకు ఈ క్యాంపును సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఓలు శేఖర్, రేవతి, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

రామసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త:



మండలంలోని కాప్పల్లె గ్రామానికిచెందిన రాఘవరెడ్డి భార్య జ్యోతి(30) పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడింది. ఆస్థి తగాదాల విష యమై గొడవ పడి పురుగులు మందు తాగి అపస్మారక స్థితిలో ఉండడంతో గమనించిన కుటుంబ సభ్యులు పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతికి రెఫర్ చేశారు. తిరుపతిలో చికిత్సలు పొందుతూ మృతిచెం దింది.

## ఓటర్ల నమోదుకు దరఖాస్తుల వెల్లువ

పీలేరు, నవంబరు 4 ప్రభాతవార్తః



మండలంలో 72 పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదుకు దరఖాస్తులు వెల్లవెత్తాయి. ఓటరుజాబితా వెలువడిన సందర్భంలో మార్పులు చేర్పులు ఓటరు నమోదుకు ప్రభుత్వం అవకాశాన్ని కల్పించారు. ఈసందర్భంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మండల వ్యాప్తంగా 11 మంది డబుల్ ఎంట్రీలు, మరణించినవారు ఉండగా, 56 మంది మార్పులు చేర్పులకు దరఖాస్తులు చేసుకున్నారు. ఓటరుగా మొదటిసారిగా ఓటరుగా నమోదు కావడానికి మండలంలో66 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు డిటి. సుబ్రమణ్యం తెలిపారు. ఈకార్యక్రమాన్ని తహశీల్దారు ధనుంజయులు మండల వ్యాప్తంగా పలు కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారు.

## పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు



పీలేరు, నవంబరు 04 ప్రభాతవార్తః

పీలేరు పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు అందించిన మన సర్పంచి షేక్ జీనత్‌షఫీ ప్రమాణస్వీకారం చేసిన 25 రోజులలోనే పంచాయతీ కార్మికులకు అందరికి జీతాలు అందజేశారు. ఈసందర్భంగా సర్పంచి షేక్ జీనత్‌షఫీ గారు పంచాయతీ కార్మికులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచి జీనత్‌షఫీలకు కతజ్ఞతలు తెలిపారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లో అంశంపై అవగాహన

పీలేరు, నవంబరు 04 ప్రభాతవార్తః



ఆరోగ్యంపై అశ్రద్ద వహిస్తే అనారోగ్య సమస్యలు వెంటాడే ప్రమాదం ఉందని అవి రాకుండా ముందస్తు నివారణ చర్యలు బాగా ఉపకరి స్తాయని డాక్టర్ రమేష్‌రెడ్డి తెలి పారు. శనివారం తలపుల పీహెచ్‌సీ వైద్యులు రమేష్‌రెడ్డి తమ సిబ్బందితో పట్టణంలోని శంకరాపురంలో ఆప్రాం త ప్రజలకు మన ఆరోగ్యం మన చేతుల్లో అంశంపై అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సీజినల్ వ్యాధుల్లో దోమలు ద్వారా, గాలి, నీటి, ఆహారం ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యలు చలి, జ్వరం, తలనొప్పులు, దగ్గు, వాంతులు, కడుపునొప్పి , విరేచనాలు, నీరసం, ఆకలి తగ్గడం తదితర సమస్యలుపై నిర్లక్ష్యం వహించరాదన్నారు. వీటి నివారణకు ముందస్తు తేలికపాటి నివారణ చర్యలు బాగా సహకరిస్తాయన్నారు. వీటి నివారణకు కాచి చల్లార్చిన నీటిని తాగాలి, తాజా కూరగాయలు భుజించాలి, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత విధిగా పాటించాలని డాక్టర్ ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో కొండయ్య, కుసుమకుమారి, విజయకుమారి, ఆయేషా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక సాధికారతకు రూ.లక్ష కోట్లు కేటాయిస్తాం

– వీసీకే పార్టీ రాష్ట్ర నేత పీటీఎం శివప్రసాద్



పీలేరు, నవంబరు 04 ప్రభాతవార్తః

వీసీకే పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే రాష్ట్రంలో మూడో ఫ్రంట్ ఏర్పాటుచేస్తామని రాబోయే ఎన్నికల్లో ప్రజల మూడోఫ్రంట్‌ను గెలిపిస్తే రాబోయే బడుగు జన ప్రభుత్వంలో సామాజిక సాధికారతకు లక్షకోట్లు కేటాయించి యువతకు పారిశ్రామిక – వ్యాపార రంగాల్లో ఉపాధి కల్పిస్తామని వీసీకే పార్టీ రాష్ట్ర నేత పీటీఎం శివప్రసాద్ స్పష్టం చేశారు. తన పర్యటనలో భాగంగా శని వారం పీలేరు నియోజకవర్గంలో పర్యటించారు. ఈసందర్భంగా బాస్ కార్యాల యంలో ముఖ్య ప్రతినిధులతో సమావేశమైయ్యారు. ఈకార్యక్రమంలో వీసీకే రాష్ట్ర కార్యదర్శులు పాలకుంట శ్రీనివాసులు మోహన్, కష్ణయ్య, సుబ్రమణ్యం, వెంకటరెడ్డి, శివకుమార్, గురవయ్య, నాగార్జున, సతీష్‌కుమార్, కేశవ, వెంకటరమణలతోపాటు వీసీకే బాస్ జిల్లా నాయకులు గిన్నెల మనోహర్‌రెడ్డి, రెడ్డెప్ప, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసుకు 10 బస్తాల బియ్యం వితరణ

పీలేరు, నవంబరు 04 ప్రభాతవార్తః



ఈనెల 6,7 తేదీలలో నిర్వహించనున్న ఉరుసుకు పంచాయతీరాజ్ జిల్లా అభివద్ది కమిటీ సభ్యులు డాక్టర్ హబీబ్‌బాషా 10బస్తాల బియ్యం పంపిణీ చేశారు. హజరత్‌పీర్ సయ్యద్ మహమ్మద్‌పీర్‌షా ఖాద్రి ఉరుసు సందర్భంగా ట్రాన్జిండర్స్ జరిపే ఉరుసు ఉత్సవానికి ఆప్రాంతం స్థలాన్ని బిలాల్ మసీదు వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు జేసీబీతో శుభ్రం చేయించారు. 6వ తేదీ సోమవారం గంధం , జెండా ఊరేగింపు నిర్వహిస్తారు. ఈకార్యక్రమాని విజయంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలోడీసీసీబీ డైరెక్టర్ మస్తాన్, రెడ్డిబాషా, పెద్దోడు, జైపాల్‌రెడ్డి, ఇబ్రహీం, జోహార్, శ్రీనాథరెడ్డి, రవ ణ,నాగరాజనాయక్, ఆబీద్, మునీర్, చందు, అల్లాబక్షు, రియాజ్, వీరమో హన్‌తదితరులు పాల్గొన్నారు.

## కరవు మండలంగా ప్రకటించకపోతే రైతులతో కలిసి ఉద్యమిస్తాం

– పంటలను పరిశీలించిన రైతు సంఘం నేతలు, నాయకులు

సంబేపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:



సంబేపల్లె మండలాన్ని కరవు మం డలంగా ప్రకటించక పోతే రైతులతో కలిసి ఉద్యమిస్తామని ఏపీ రైతు సంఘం జిల్లా ప్ర ధాన కార్యదర్శి రంగా రెడ్డి, నాయకులు రవీంద్రారెడ్డి, విష్ణువర్ద న్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని దుద్యాల గ్రామంలో రైతులు సాగు చేసిన వేరుశనగ, వరి, టమోటా, వివిధ రకాల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరవు కాటకాలతో రైతులు అల్లాడుతున్నారని వరుని నమ్ముకొని పంటలు సాగు చేస్తే సకాలంలో వర్షాలు కురవక సాగు చేసిన పంటలు ఎండిపోయాయన్నారు. పంటలు ఎండిపోయి తీవ్రస్థాయిలో నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం సంబేపల్లె మండలాన్ని కరవు మండలంగా ఎందుకు ప్రకటించలేదో చెప్పాలంటూ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా టమోటా, పొద్దుతిరుగుడుతో పాటు వివిధ రకాల ఆకు కూరలు సాగు చేస్తారన్నారు. కరవు మండలంగా ప్రకటించి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని కోరారు. పంటల పరిశీలనలో దుద్యాల గ్రామ సర్పంచ్ భర్త చిన్నప్ప, రామచంద్ర, బ్రహ్మానందరెడ్డి, శంకర్, చెన్నారెడ్డి, రమణ, శివమల్లయ్య, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సమస్యలను వారం రోజుల్లో పరిష్కారం

– తహసీల్దార్ శ్రీనివాసులు

తంబళ్లపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో శనివారం సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌ఓలతో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించినట్లు తహసీల్దారు శ్రీనివాసులు తెలిపారు. ఉదయం మండలంలోని రేణుమాకులపల్లి, కోటకొండ, కుక్కరాజుపల్లి పోలింగ్ కేంద్రాలను తహసీల్దారు శ్రీనివవాసులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ పరిధిలోని పలువురు కొత్త ఓటర్లుగా నమోదు, ఓటరు లిస్టులో మార్పులు, చేర్పులు, ఇతర ప్రాంతాల నుంచి షిఫ్టింగ్ తదితర అంశాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకున్నారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ ఆదివారం సైతం నిర్వహించి ఈ కాంపెయిన్‌లో వచ్చిన సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వారం రోజుల్లో పరిష్కరించి ఖచ్చితమైన ఓటరఉ లిస్టు సిద్ధం చేసి ప్రకటిస్తామని తెలిపారు. ఆయన వెంట కంప్యూటర్ ఆపరేటర్లు దినకర్, కిశోర్, వీఆర్వోలు బీఎల్‌ఓలు, ఓటర్లు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

జమ్మలమడుగు, నవంబరు 4, ప్రభాతవార్త:

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024లో భాగంగా శనివారం జమ్మలమడుగు పట్టణం ఏడవ వార్డు పరిధిలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ల శిబిరాన్ని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించాలని బీఎల్‌ఓలను కోరారు. ఓట్లను తొలగించడం కానీ, ట్రాన్స్‌ఫర్ చేయడం కానీ ఓటరు అనుమతి లేనిదే మార్పులు, చేర్పులు చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా బీఎల్‌ఏ శంకర్, బీఎల్‌ఓలు లక్ష్మీదేవి, అఖిల్‌రెడ్డి, ఓటర్లు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలింపియాడ్ లెవల్-లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, నవంబర్ 4 ప్రభాతవార్త :

క్యాట్(నాలెడ్జ్ అసిస్మెంట్ టెస్ట్) ఒలింపియాడ్‌లో మదనపల్లెకు చెందిన మల్లికార్జున సర్కిల్‌లోని శ్రీచైతన్య మొదటి బ్రాంచ్ విద్యార్థు ప్రతిభ కనపరిచినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలో పాఠ్యాంశ బోధనతో పాటు వివిధ పటీ పరీక్షలకు తర్ఫీదు ఇస్తున్నామని తెలిపారు. ఈ ఏడాదిలో నిర్వహించిన ఒలంపియాడ్ మొదటిలెవల్‌లో మ్యాథ్స్ విభాగం నుంచి 29మంది, ఫిజిక్స్‌కు 18మంది, కెమిస్ట్రీలో 25మంది మొత్తం 72మంది విద్యార్థులు రెండవ లెవల్‌కు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. రెండవ లెవల్‌కు ఎంపికైన విద్యార్థులను సంస్థ ఏజిఎం సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ అనీల్‌కుమార్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ వెంకటేష్, ప్రైమరీ, ప్రీప్రైమరీ ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

జమ్మలమడుగు, నవంబరు 4, ప్రభాతవార్త:

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024లో భాగంగా శనివారం జమ్మలమడుగు పట్టణం ఏడవ వార్డు పరిధిలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ల శిబిరాన్ని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించాలని బీఎల్‌ఓలను కోరారు. ఓట్లను తొలగించడం కానీ, ట్రాన్స్‌ఫర్ చేయడం కానీ ఓటరు అనుమతి లేనిదే మార్పులు, చేర్పులు చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా బీఎల్‌ఏ శంకర్, బీఎల్‌ఓలు లక్ష్మీదేవి, అఖిల్‌రెడ్డి, ఓటర్లు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

– మెజిస్ట్రేట్ ఎ.ఉమర్ ఫరూక్

తంబళ్లపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టులో డిసెంబరు 9వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మెజిస్ట్రేట్ ఎ.ఉమర్ ఫరూక్ కోరారు. శనివారం కోర్టులో కోర్టు పరిధిలోని పోలీసు అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ జాతీయ అదాలత్‌లో సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులతో పాటు క్రిమినల్ కేసులు, బ్యాంకు రికవరీలు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాలు తదితర కేసులు పరిష్కారానికి పోలీసు అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ లోక్ అదాలత్‌లో నాలుగు మండలాల పోలీసు అధికారులు, అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం అందించే సబ్సిడీ రుణాలు అందించాలని వినతి

జమ్మలమడుగు, నవంబరు 4, ప్రభాతవార్త:



షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డు తెగల వారికి సీఎం జగన్ ప్రభుత్వం పంగ నామాలు పెట్టిందని కనీసం కేంద్ర ప్రభుత్వం అందించే రుణాలైన నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, ప్రధానమంత్రి విశ్వకర్మ సమ్మాన్ యోజన పథకాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని జమ్మలమడుగు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ మేనేజర్ సి.కృష్ణా నాయక్‌కు బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్టీ ఎరుకల కులాల వారు వెదురు బద్దలతో గంపలు, చాటలు, విసన కర్రలు తదితర వాటిని తయారఉ చేసి అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని, అదే విధంగా ఎస్సీ మాదిగ కులాల వారు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్ల పక్కన కూర్చొని చెప్పులు కుట్టుకుంటూ చాలీ చాలని ఆదాయాలతో కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. కావునా వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అందించే రుణాలు సకాలంలో మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకురాళ్లు నాగస్వరం గోవిందమ్మ, నాసారి అరుణ, కాకి నాగేశ్వరమ్మ, కేసీ పుష్పరాజ్, పట్నం పెద్దయ్య, జేస్తాది కిరణ్, కాకి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు లిస్టు పరిశీలన

ఓబులవారిపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన ఓబులవారిపల్లె జిల్లా పరిషత్ ప్రాథ మికోన్నత పాఠశాలలో బీఎల్‌ఓలు హరిప్రసాద్, రాంబంటు డబల్ ఎం ట్రీ ఓటరు నమోదును అలాగే కువైట్‌లో ఉన్న వారి చిరునామా బట్టి వాటర్ జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు డబుల్ ఎంట్రీ ఉన్న ఓటరు పేర్లను నమోదు చేసుకొని తహసీల్దారకు పంపుతున్నట్లు వారు తెలిపారు. సీనియర్ రాజకీయ నాయకులు బండి కృష్ణయ్య, ఎస్బీఎం పలువురు ఓటరు జాబితాను ఓటు ఉందా లేదా ఏవైనా తప్పిదాలున్నాయా తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యుత్తుశాఖ ఉద్యోగికి గాయాలు

కడప వైద్యవిభాగం, నవంబరు 4, ప్రభాతవార్త:



విద్యుత్తుశాఖ ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ షేక్ గౌస్‌బాషాకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఏపీఎస్పీడీసీఎల్‌లో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ షేక్ గౌస్‌బాషా విధులు నిమిత్తం వల్లూరుకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా రోడ్డు మార్గమధ్యలో ఆవు ఢీకొనగా తీవ్ర గాయాలయ్యాయి. రోజు మాదిరిగానే ఈనెల 3వ తేదీన శుక్రవారం ఉదయం విధులకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వెంటనే చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. గౌస్‌బాషా బంధువులు వెంటనే తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లారు.

# జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం రాయితీ కల్పించాలని వినతి

**పీలేరు, నవంబరు 04 ప్రభాతవార్తః**



అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ ఉత్తర్వుల మేరకు ప్రయివేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ కల్పించాలని శనివారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ లోకేశ్వరరెడ్డికి పీలేరు ప్రెస్‌క్లబ్‌కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాకీర్‌హుస్సేన్, జకలనూరి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలలలో ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసినప్పటికి పలు విద్యాసంస్థలు భేఖాతరు చేస్తూ జర్నలిస్టుల పిల్లలు నుంచి కూడా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి కలెక్టరు ఉత్తర్వులను అమలు చేయాలని ఎంఈఓ అధికారికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. స్పందించిన ఎంఈఓ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యానికి ఆదేశాలు జారీచేస్తామని తెలిపినట్లు తెలిపారు. పై కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారు పఠాన్‌జాకీర్, ఉపాధ్యక్షులు జానం గంగిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి రవికిశోర్, సంయుక్త కార్యదర్శి తులసీకష్ణ, రవినాయక్, హాఫీజ్, గోపి, ప్రెస్‌క్లబ్ మాజీ అద్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు సాక్షి రమణారెడ్డి, టీవీ9 సుబ్రమణ్యం, అల్తాఫ్‌హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# కందులకు నివాళి

**కడప వైద్యవిభాగం, నవంబరు 4, ప్రభాతవార్త:**



జిల్లాకు మాజీ శాసనభ్యులుగా కేఎస్‌ఆర్‌ఎం విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులను విద్యాబోధన అందించిన కందుల శివానందరెడ్డి మంచి మనిషి అని టీడీపీ కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మైనార్టీ నాయకులు షేక్ రాయల్, కరీముల్లా, ఇమ్రాన్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం

**– ఎమ్మెల్యే చింతల**

**కలికిరి, నవంబరు 4, ప్రభాతవార్త:**



ప్రజల సమస్యలు తెలుసు కొని వాటిని పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనవారం ఎమ్మెల్యే కలికిరి మండలంలోని మహల్ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్యే ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ డా.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పలు సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జరగబోయే ఎన్నికల్లో మరోసారి ప్రజలు వైకాపాను గెలిపించాలని ఇక్బాల్ అహ్మద్ ఖాన్ ప్రజలను కోరారు.కార్యక్రమంలో మహల్ సర్పంచ్ తస్లీం రియాజ్ అహ్మద్, అద్దెవారిపల్లె సర్పంచ్ గంగయ్య, కలికిరి మండలం కోఆప్షన్ మెంబర్ రిజ్వానుల్లా, వైసీపీ నాయకులు రియాజ్ అహ్మద్‌ఖాన్, కలికిరి వార్డు మెంబర్ వేంపల్లె ఖాదర్‌బాషా, కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ చక్రపాణి, పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ అబీద్, పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మధుసూదనాచారి తన సిబ్బందితో బందోబస్తు చర్యలు చేపట్టారు.

# 6న దస్తగిరిస్వామి ఉత్సవాలు

**దువ్వూరు, నవంబరు 4, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో వెలసిన దస్తగిరి స్వామి ఉత్సవాలు ఈనెల 6న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలకు గాను దస్తగిరి స్వామి దర్గాను రంగు రంగు విద్యుత్తు దీపాలతో అలంకరించారు. సోమవారం జెండా ఊరేగింపు ఉంటుందని ఈ ఉత్సవాలలో అందరూ పాల్గొనాలన్నారు. అలాగే స్వామి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

# మంగంపేట అగ్రహారం సమస్యలు పరిష్కరించిన ఎంపీ, ఎమ్మెల్యే

**కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు**

**ఓబులవారిపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న మంగంపేట అగ్రహారం గ్రామ సమస్యలు పది సంవత్సరాలుగా జాప్యం జరుగుతుండడంతో వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డిలు ఏపీఎండీసీ ఎండీ వెంకటరెడ్డిల సహకారంతో మా గ్రామ సమస్యలు పరిష్కరించడం జరిగిందని అగ్రహారం ప్రజలు ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. స్వయంగా ఎండీతో సంప్రదింపులు జరిపి ఎంపీ, ఎమ్మెల్యేలు సాయికిశోర్‌రెడ్డితో చర్చలు జరిపి మా గ్రామానికి నిధులు మంజూరు చేయించి గ్రామం తరలించేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో కుమార్‌శర్మ, ఒరుగంటి నవీన్‌కుమార్ శర్మ, ఒకూరి సుబ్రమణ్యం, మురళీ,రాములమ్మ, ధనమ్మ, కరీముల్లా ఆనందం వ్యక్తం పాల్గొన్నారు.

# విద్యార్థుల పాలిట వరంగా మారిన విలీనం

**సంబేపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:**

ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలలోనికి ప్రవేశించిన విద్యార్థులకు విలీనం వరంగా మారిందని ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి తెలిపారు. శనివారం సబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడో తరగతికి పాఠాలు చెప్పే ఉపాధ్యాయిని ఉమాదేవి నూరు శాతం హాజరును నమోదు చేసుకున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 3, 4, 5 తరగతుల విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం ఓ బృహత్తర కార్యమన్నారు. పాఠశాలలోని విశాలమైన మైదానం, డిజిటల్ తరగతులు, స్మార్ట్ టీవీలు, గ్రంథాలయం, సైన్స్ ప్రయోగశాలలు వంటివి చిన్నారుల చదవుల పట్ల ఆసక్తి పెంచేందుకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్.కె.వ్యాలీలో స్వచ్ఛభారత్

**వేంపల్లె, నవంబర్ 4, ప్రభాతవార్త ః**




ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీలో దేశ ప్రధాని పిలుపు మేరకు విద్యార్థులతో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. శనివారం ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లోని పరిసరాల్లో శుభ్రత పాటించి, చెత్త, ప్లాస్టిక్‌తో కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ 14, 15 ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జి.తిరుపతిరెడ్డి, డాక్టర్ కె.మధుసూధన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

**గోపవరం,నవంబర్ 4 ప్రభాతవార్త;**



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి అశ్వయజ మాసం మూడవ శనివారం వేకువ జామునుంచి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు. పలు రకాలైన పూల మాలలతో చేసిన అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు. ఈ ఆలయంలో వెలసిన శ్రీ నరసింహ స్వామిని దరి ్శంచు కొంటున్న వారి సమస్యలు వెంటనే పరిస్కారం అవుతున్నాయి. ఆలయ పూజారి పెంచలయ్య అందించే ఉత్తమ మైన సేవల పట్ల ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు. స్వామి కార్యక్రమాలను వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేసారు. వేముల చిన్న రెడ్డయ్య ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది, గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి వారం నిర్వహించే ఈ పూజా కార్యక్రమాల పట్లా భక్తులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తూన్నారు.

# ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**రామాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:**



రామాపురం మండలం రాచపల్లె గ్రామం కొవ్వూరి వాండ్లపల్లెలో శనివారం నిర్వహించిన అభయ హస్త ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట శిఖర కలశప్రతిష్టాపన పూజలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. తొలుత కార్యక్రమ నిర్వాహకులు, గ్రామస్తులు కొవ్వూరి నాగసుబ్బారెడ్డి, నాగబసిరెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి ఆత్మీయ స్వాగతం పలికి ఆయనతో పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాసన వెంకటరమణ, సర్పంచ్ వెంకటరెడ్డి, సంగల్ విండో అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, పెద్దిరెడ్డి చలమారెడ్డి, విశ్వనాథరెడ్డి, వెంకటరామరాజు, శివారెడ్డి, శివరామిరెడ్డి, శవకృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కనపర్తి చెన్నారెడ్డి, తరుణ్, రాజేష్, రాజేంద్ర, నాగార్జున, సుబ్బరాయుడు, వాసు, హరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకంబాలదిన్నె, దండు మారెమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించాలి

**– అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తుపాకుల పుల్లమ్మ**

**జమ్మలమడుగు, నవంబరు 4, ప్రభాతవార్త:**



వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం ఎం.కంబాలదిన్నెలో వెలసిన కలియుగ దైవం శ్రీ కంబాలదిన్నె మారెమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి ఛైర్మన్ శ్రీమతి తుపాకుల పుల్లమ్మ పిలుపునిచ్చారు. ఈ దేవస్థానంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కమిటీకి సంబంధం లేకుండా కొంత మంది అస్మదీయులు భక్తాదుల నుంచి కానుకలు తీసుకుంటున్నారని అయితే వాటిని ఆలయ ఛైర్మన్‌కు కానీ, కమిటటీ సభ్యులు కానీ తెలియజేయకుండానే సొంతానికి వాడుకుంటున్నారని కావునా ఛైర్మన్‌కు కానీ కమిటీ సభ్యులకు కానీ తెలియకుండా భక్తాదులు ఎవరూ కూడా కానుకలు ఇవ్వరాదని అట్లు ఇచ్చిన కానుకలు దేవస్థానానికి చెందడం లేదని దయచేసి భక్తాదులు ఎవరైనా సరే అమ్మవారికి కానుకలు సమర్పించాలంటే ఛైర్మన్‌కు కానీ, లేదా కమిటటీ సభ్యులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ శివ శంకర్, సెక్రటరీ రామ చంద్రుడు, కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, ఓబులమ్మ, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల తనిఖీ

**కడప లీగల్, నవంబరు 4, ప్రభాతవార్త:**

కడప పట్టణం చిన్నచౌకులో ఉన్న ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను శనివారం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎం.ప్రదీప్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. పిల్లలు సత్‌ప్రవర్తనతో మెలగాలని మంచిగా చదువుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంట గదులను, వసతి గదులను తరగతి గదులను పరిశీలించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మణికుమారి, వార్డెన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్టుల్లో వాహనాలపై నిఘా పెంచండి

**– అడిషనల్ ఎస్పీ వీబీరాజ్‌కమల్**

**రాయచోటి, నవంబరు 4, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లాలో చెక్‌పోస్టుల వాహనాలపై నిఘా పెంచాలని అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ్‌కమల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం కాన్ఫరెన్స్ హాలులో నార్కోటిక్ డ్రగ్స్, సైకో ట్రోపిక్ పదార్థాల గుర్తింపు మరియు చెక్‌పోస్టులలో వాహనాల తనిఖీపై శిక్షణా సెషన్ నిర్వహించారు. ఈ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లాలోని లా అండ్ ఆర్డర్, ఎస్ఈబీ మరియు ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన రవిచంద్ర విద్యార్థులు

**గాలివీడు, నవంబర్ 4(ప్రభాతవార్త):**



మడల కేంద్రంలోని స్థానిక రవిచంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు 8మంది ఎంపికైనట్లు కరెస్పాండెంట్ షింటో ఇమ్మానెయుల్ తెలిపారు. శనివారం పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను మెమొంటోలతో సత్కరించారు. బ్యాడ్మింటన్, అండర్–14 విభాగంలో ప్రణవి, ప్రణీతలు(8వ తరగతి), అండర్–17 విభాగంలో రీనాద్(9వ తరగతి), మల్ఖంపోల్ క్రీడలో తనీష్‌కుమార్‌రెడ్డి(10వ తరగతి), టెన్నిస్, వాలీబాల్‌లో రెడ్డమ్మ(9వ తరగతి) హాకీ క్రీడలో సాయి ప్రణతి, ఫుట్‌బాల్ విభాగంలో తమసిన్, సానియాలు(7వ తరగతి) ఎంపికైనట్లు తెలిపారు. వీరు రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న క్రీడా పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నూతన్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామమోహన్ భౌతికకాయం నివాళులు అర్పించిన ప్రసాద్‌బాబు

**చిన్నమండెం, నవంబర్ 4(ప్రభాతవార్త):**



మండలంలోని చాకిబండ గ్రామం కురవపల్లెలో ఉండే శెట్టిపల్లె రామమోహన్ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు మృతుడి భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



రాజంపేటలో ఏకమైన జనసేన నేతలు

# జగనన్న ఆరోగ్య సురక్ష రెఫరల్ కేసులపై దృష్టి

**రాయచోటి, నవంబరు 4, ప్రభాతవార్త:**



జిల్లాలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలలో గుర్తించిన రెఫరల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డికి వివరించారు. శనివారం విజయవాడ సీఎస్ కార్యాలయం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష మహిళా శిశు సంక్షేమం, విద్యార్థుల గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్, బాల్య వివాహాల నివారణ తదితర అంశాలపై కలెక్టర్లు, జేసీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. రెఫరల్ కేసులు, ఆరోగ్యశ్రీ చికిత్సలు, వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం, విద్యార్థుల గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సజ్జల వ్యాఖ్యలు విడ్డూరం

**వేంపల్లె, నవంబర్ 4, ప్రభాతవార్త ః**



వైఎస్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పెట్టిందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి వ్యాఖ్యానించడం విడ్డూరమని కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 5సార్లు అసెంబ్లీ, 4సార్లు లోక్‌సభ టికెట్లు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు అంజయ్య, భవనం వెంకట్రామ్, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి తమ మంత్రి వర్గంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి చోటు కల్పించారన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ 2సార్లు పీసీసీ అధ్యక్ష పదవి, ఒకసారి సీఎల్పీ పదవి, 2సార్లు ముఖ్యమంత్రి పదవి ఇచ్చిందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి లేని విధంగా దివంగత వైఎస్ఆర్‌కు ఇడుపులపాయలో స్మారక ఘాట్ నిర్మించిందన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి నిలయమైన తిరుమలకు తొలిగడపగా పేరుగాంచిన కడప జిల్లా పేరును మార్చి వైఎస్ఆర్ జిల్లా పేరు పెట్టిందని తులసిరెడ్డి గుర్తు చేశారు. వైఎస్ వివేకానందరెడ్డికి మంత్రిపదవి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి టికెట్లు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. జగన్ మేనమామ రవీంద్రనాథరెడ్డికి కడప మేయర్ పదవి కట్టబెట్టిందని తులసిరెడ్డి అన్నారు. ఇవన్నీ వైఎస్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టే చర్యలా అని ఆయన తులసిరెడ్డి ప్రశ్నించారు. వైఎస్ కుటుంబీకులు తమ చర్మం వలిచి చెప్పులు కుట్టించినా కాంగ్రెస్ రుణం తీరదని ఘాటుగా వ్యాఖ్యానించారు.

# కొత్తపల్లెలో సుడిగాలి పర్యటన చేసిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**చిన్నమండెం, నవంబర్ 4(ప్రభాతవార్త):**



మండల పరిధిలోని మల్లూరు గ్రామం కొత్తపల్లెలో రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయకులు, గ్రామస్తులు బాణసంచాలతో పూలు చల్లుతూ ఘనస్వాగతం పలికారు. గ్రామంలో అన్ని వీధులూ తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ పలువురు కార్యకర్తలను పరామర్శించారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన మండిపల్లి రాముడన్నకు మండ్ల జయశంకర వాల్మీకి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి, వెంకటరమణ, ఖయుం, హుస్సేన్, బాషా, ఆనంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను టపాసుల యజమానులు పాటించాల్సిందే

**సిఐ మధుసూదన్‌రెడ్డి**

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 4 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలో టపాసుల యజమానులు పోలీసుల నిబంధనల ప్రకారం నడుచుకోవాలని రైల్వేకోడూరు సిఐ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో టపాసుల యజమానులతో సిఐ విశ్వనాథ్‌రెడ్డి, ఎస్ఐ డాక్టర్ నాయక్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎంతమంది టపాసుల యజమానులు ఉన్నా తప్పక నిబంధనలు పాటించకుంటే అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని, ముఖ్యంగా ఫైర్, నిబంధనలను అమలులో ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టపాసుల యజమానులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన తహశిల్దారును సన్మానించిన చెవ్వు శ్రీనివాసులరెడ్డి

**చిట్వేలి, నవంబరు 4 ప్రభాతవార్త**

చిట్వేలి తహశిల్దారుగా సేవలు అందిస్తూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన తహశిల్దారు శిరీషాను శనివారం ఉదయం మండల వైసిపి కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి శాలువా, పూలమాలతో సన్మానించారు. చిట్వేలితో పాటు పలు మండలాల్లో తహశిల్దారుగా తనదైనశైలిలో రాణించి ఉత్తమ అధికారినిగా ఆమె అందించిన సేవలను కొనియాడారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వైసిపి నాయకులు చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహణ అధికారి, కనీస వేతనాల బోర్డుమెంబరు మలిశెట్టి వెంకటరమణ, వైసిపి నాయకులు మాదినేని కనకరాజా, భాస్కర్‌రెడ్డి, మోచర్ల నరసింహా, కస్తూరి మణి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శేషంరాజు, సీనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత మంచిమార్గంలో నడిస్తే మంచి భవిష్యత్

**డిఎస్‌పి విఎన్‌కె చైతన్య**

**రాజంపేట అర్బన్, నవంబరు 4 ప్రభాతవార్త**



యువత మంచి మార్గంలో నడిచినట్లయితే భవిష యృత్తు బాగుంటుందని రాజంపేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్య పేర్కొన్నారు. శనివారం స్థానిక జిమ్ నిర్వాహకుడు గౌస్‌బాషా బీమవరంలో జరిగిన ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ నిర్వహించిన పోటీల్లో 70 కిలోల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతి అందుకున్న సందర్భంగా అభినందించారు. యువకులు తమకు ఇష్టమైన ఏ రంగంలోనైనా కష్టపడి క్రమశిక్షణతో కృషి చేస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. వ్యసనాలకు దూరంగా ఎంచుకున్న మార్గంలో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐ నరసింహారావు, రూరల్ సిఐ మంజునాథ్‌రెడ్డి, మన్నూరు ఎస్ఐ బత్సవత్సలం పాల్గొన్నారు.

# మహనీయునికి ఘన నివాళి

**కడప, నవంబరు 4, ప్రభాతవార్త:**



కందుల శివానందరెడ్డికి నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

విద్యా దాతగా,పారిశ్రామిక వేత్తగా రాజకీయ నాయకులుగా, క్రీడా కారునిగా, సమాజ సేవతత్పరుడిగా, ఉపాధి కల్పనలో ఎందరో పేద బడుగు బలహీన విద్యార్థుల్లో వెలుగులు నింపిన బహుదూరపు బాటసారి కందుల గ్రూప్ విద్యా సంస్థల మాజీ అధిపతి, మాజీ శాసన మండలి, కడప నియోజకవర్గ శాసనసభ్యులు కందుల శివానందరెడ్డి అని మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ రామమునిరెడ్డి కొనియాడారు. ఈ సంద్భంగా నేడు వారి యొక్క తృతీయ వర్ధంతిని పుస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు కేఎస్ఎన్ఆర్ ఘాట్‌లో పూల మాలతో ఘనంగా నివాళులు అర్పిస్తూ,అనంతరం వారి ఆత్మ శాంతికై కాశి సోదరీమణుల (తిరుపతి) వారు విచ్చేసి భగవద్గీతను 18 అధ్యయనాల పారాయనాన్ని ఆలపించారు. తదుపరి కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం, భారతీ కంటి హాస్పిటల్ (కడప), బోగా పార్వతమ్మ,(రిమ్స్) బ్లడ్ బ్యాంక్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం లో 356 మంది కంటి పరీక్షలకు హాజరు కాగా,216 మంది రక్త దానం చేశారు,అనంతరం మానసిక వికలాంగులు ఆశా నిలయం (కొప్పర్తి ) లో అన్నదాన కార్ర్యమాన్ని నిర్వహించారు. కళాశాల మాజీ మేనేజింగ్ డైరెక్టర్ కీర్తిశేషులు కందుల శివానందరెడ్డి జ్ఞాపకార్థం కళాశాలలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనరిచిన విద్యార్థులకూ. ప్రశంసా పత్రాలతో పాటు నగదు పారితోషికాన్ని అంద చేశారు. కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు ఎస్.శ్రీ.రాముముని రెడ్డి, కళాశాల ఛైర్మన్ కందుల రాజమోహన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, కళాశాల కర్స్పాండెంట్, ట్రెజరరీ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కేఓఆర్ఎం కళాశాల ఛైర్మన్ వెంకట శివా రెడ్డి, వైస్ ఛైర్మన్ లిఖితా రెడ్డి,కడప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అఫ్జల్ ఖాన్, అభిమానులు,మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రారిశ్రమిక వేత్త రాజోలు వీరా రెడ్డి, పలువురు రాజకీయ నాయకులు, ప్రిన్సిపాల్స్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్ వివిధ విభాగాల అధిపతులు,బోగా పార్వతమ్మ బ్లడ్ బ్యాంక్ ప్రెసిడెంట్ జి. చిన్న ఓబుల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎం. వెంకటరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ .నాగేశ్వరరావు, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ రిమ్స్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త జె.సురేష్ బాబు, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

**వేంపల్లె, నవంబర్ 4, ప్రభాతవార్త ః**



వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్14 విభాగంలో కార్తీక్‌సాయి, చరణ్, భరద్వాజ్, అరుణ్, భరత్, మనోజ్, అండర్17 విభాగంలో యశ్వంత్, గౌతమ్, హర్షవర్ధన్, నరసింహమోహన్‌రెడ్డి, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. అలాగే పాఠశాల డైరెక్టర్లు బి.చైతన్యరెడ్డి, బి.చేతన్‌రెడ్డిలు విద్యార్థులను అభినందించి క్రీడల్లో రాణించాలని ప్రోత్సహించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, అందుకు అనుగుణంగా వివిధ క్రీడల్లో రానించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

# జర్నలిస్టులకు 3సెంట్ల ఇళ్ల స్థలాల పట్ల హర్షం

**పులివెందుల రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త ః**



రాష్ట్రంలో పనిచేస్తున్న అక్రిడిటేటెడ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర మంత్రి మండలికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మాచిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జయరామక్రిష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, గౌరవాధ్యక్షులు మారుతి, వివేక్‌యాదవ్, క్రిష్ణకుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమణారెడ్డి, కోశాధికారి ఓంప్రకాష్, ఉపకోశాధికారి మురళిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ప్రెస్‌క్లబ్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేకు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాంలోని లోపాలను ఎత్తి చూపి, దిశా నిర్దేశం చేసే జర్నలిస్టులు వ్యక్తిగతంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి జర్నలిస్టులు కూడా సొంతింటి భాగ్యాన్ని కల్పించేందుకు నిర్ణయించడం అభినందనీయమని పేర్కొన్నారు. వివిధ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్య మనుగడకు మూల స్తంభాలైన పాత్రికేయుల సంక్షేమానికి కృషిచేసిన ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాత్రికేయులు సురేంద్ర, చిక్కని హరికుమార్, పఠాన్, క్రిష్ణ, రమణ, పుల్లయ్య, గంగరాజు, చిన్న నరసింహులు, విశ్వనాథ్, రామ్మోహన్‌రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట నియోజకవర్గమంతా అన్నా క్యాంటీన్‌లు పునరుద్ధరణ

**తెలుగుదేశం నేత గంటా నరహరి వెల్లడి**



**రాజంపేట అర్బన్, నవంబరు 4 ప్రభాతవార్త**

రాజంపేట నియోజకవర్గవ్యాప్తంగా అన్ని మండలాల్లో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్‌లు త్వరలోనే ఏర్పాటు చేస్తామని నియోజకవర్గ టిడిపి నేత గంటా నరహరి వెల్లడించారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేటలో జగన్‌సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూసివేసిన అన్నా క్యాంటీన్‌ను అతి త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు వివిధ పనుల కోసం నియోజకవర్గ కేంద్రాలకు వచ్చే ప్రజల కోసం చంద్రబాబునాయుడు అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేస్తే వాటిని తొలగించడం దుర్మార్గమన్నారు. తమిళనాడులో జయలలిత హయాంలో అమ్మా క్యాంటీన్ ప్రారంభిస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన స్టాలిన్ జయలలిత అమ్మపేరుతోనే క్యాంటీన్‌లు నిర్వహిస్తున్నారని, మంచి పనులు అంటే స్ఫూర్తిగా తీసుకోవాలే తప్ప జగన్‌లాగా కక్షసాధింపుతో కూల్చేపని చేయకూడదని విమర్శించారు. అలాగే రాజంపేటతో పాటు ఒంటిమిట్ట, నందలూరు, సిద్ధవటం, సుండుపల్లె, వీరబల్లె మండలాల్లో కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పేదలకు అన్నా క్యాంటీన్‌ల ద్వారా రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యాం కొట్టుకుపోయి సర్వస్వం కోల్పోయిన బాధితులను ఆదుకుంటామని పేర్కొన్నారు. ముంపునకు గురైన గ్రామాల్లో పర్యటించిన తర్వాత సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి 2సంవత్సరాలు కావస్తున్నా వైసిపి ప్రభుత్వం పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోకపోవడం శోచణీయమన్నారు. ఈ సమావేశంలో రాజంపేట గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యానాయుడు, సుండుపల్లె మండల కమిటి అధ్యక్షులు రెడ్డప్పలు పాల్గొన్నారు.